శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## అత్యంత భక్తి శ్రద్ధలతో పెన్నానదిలో గంగాహారతి



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** పవి త్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆలయం వద్ద పెన్నానదిలో అర్చకులు వేదమంత్రాలతో గంగాహారతినిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార యక్రమానికి ఉభయకర్తలుగా రామిశెట్టి మల్లికార్జునరావు, మానస దంపతులు వ్యవహారించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపాక్షుల గిరికృష్ణా పర్యవేక్షించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## జవహర్ భారతిలో అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ప్రారంభం

**కావలి రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త**



కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో ఈ నెల 12,13 తేదిలలో నిర్వహిస్తున్న 2023-24 సంవత్సరానికి సంబంధించిన విక్రమ సింహపురి యూనివర్శిటీ అంతర్ కళాశాలల బాలుర, బాలికల క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులకు గెలుపోటములు కన్నా క్రమశిక్షణ, నిరంతర శ్రమ, క్రీడాస్ఫూర్తి వుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. తాను ఈ రోజు ఈ స్థాయికి ఎదగడానికి 1979-81లో ఈ కళాశాల విద్యార్థిగా అనేక క్రీడల్లో రాణించి ఛాంపియన్ షిప్‌గా నిలిచానని తెలిపారు. దానికి ప్రధాన కారణం గురువులు నేర్పిన క్రమశిక్షణేనన్నారు. భారతదేశం క్రీడల్లో అంతర్జాతీయంగా చాలా వెనుకబడి వుందని గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీనిలో యువకులు చురుకుగా పాల్గొని నిష్ణాతులై దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వాస్తవానికి ఈ స్థాయికి ఎదగడానికి ప్రధాన కారణం ఆయన క్రీడాకారుడు కావడమేనని తెలిపారు. క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఆర్.మాల్యాద్రి మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలకు కొంత ఆర్థిక సహాయం విఎస్‌యు వారు అందించారని ఈ కళాశాలలోని సౌకర్యాలు విశ్వోదయ కల్పించిందని స్వర్గీయ డాక్టర్ డిఆర్‌కు ఎల్లవేళలా రుణపడి వుంటామని వారి కుమారుడు ప్రస్తుత రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి అదే విధంగా ప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి, యూనివర్శిటీ అడ్వయిజర్ డాక్టర్ విజయకళ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాదరెడ్డిలు పాల్గొన్నారు. ఈ పోటీలలో 20 కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కళాశాలల నిర్వాహకులు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మెమోంటో అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## కాంట్రాక్టు పద్ధతిన పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

**నెల్లూరు టౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేయుటకు పోస్టులను భర్తీ చేయనున్నామని అర్హులైన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ కే.హేన సుజన్ ప్రకటించారు. జిల్లా కేంద్రమైన నెల్లూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ జిల్లా కోఆర్డినేటర్ ఒకటి, ప్రాజెక్టు అసిస్టెంట్ ఒకటి, బ్లాక్ కోఆర్డినేటర్స్ 10 పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడం జరుగుతుందని అర్హులైన నిరుద్యోగ యువత ఈనెల 13వ తేదీ నుంచి దరఖాస్తులను చేసుకోవచ్చుని, ఈనెల 23న చివరి గడువు అని తెలిపారు. తమ శాఖ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఏడాది నుంచి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై ఒకటో తేదీ నాటికి అభ్యర్థుల వయస్సు 42 సంవత్సరాలు దాటకూడదని అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 సంవత్సరాలు సడలింపు ఉంటుందని ఆమె తెలిపారు. జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అనంతసాగరం, ఆత్మకూరు, ఇందుకూరుపేట, కావలి, కోవూరు, నెల్లూరు, రాపూరు, ఉదయగిరి, వెంకటాచలం, వింజమూరు ప్రాజెక్టుల పరిధిలో బ్లాక్ కోఆర్డినేటర్ పోస్టులు కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కోఆర్డినేటర్‌కు నెలసరి వేతనం రూ.30వేలు, ప్రాజెక్టు అసిస్టెంట్‌కు రూ.18వేలు, బ్లాక్ కోఆర్డినేటర్లకు రూ.20వేలు వేతనం ఇవ్వడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అభ్యర్థులు నోటిఫికేషన్ ప్రకారం తగిన అర్హత కలిగిన ధృవీకరణ పత్రాలతో పూర్తి చేసిన దరఖాస్తుకు జత చేసి ఈనెల 23వ తేదీ సాయంత్రం లోపు జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

## అంగన్‌వాడీల ఆందోళనకు జనసేన మద్దతు



**నెల్లూరు, డిసెంబరు12 ప్రభాతవార్త-విద్య** తమ న్యాయపరమైన డిమాండ్స్‌తోపాటూ ఎన్నికల హామీలను అమలు చేయ్యాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, సిఐటియూ నాయకుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి మద్దతును ప్రకటించారు. అంగన్ వాడీలు దీక్షలు చేపడుతన్న శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతుగా దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల ముందు పక్కరాష్ట్రాల కంటే రూ.1000 ఎక్కువగా అంగన్ వాడీలకు జీతాలు ఇస్తామన్నహామీని తక్షణం అమలు చేయ్యాలన్నారు. పక్కరాష్ట్రాల్లో వీరి పనికి రూ.14500జీతం ఇస్తున్నారని, మన రాష్ట్రంలో మాత్రం అత్యల్పంగా జీతాలు ఇవ్వటం దారుణమన్నారు. ఇచ్చిన హామీలను నెరవేచ్చుఉండా మాట తప్పే అలవాటు ఉన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్ వాడీలకు కూడా మోసగించారని దుయ్యబట్టారు. ఇటీవల తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముఖ్యమ oత్రి రేవంత్‌రెడ్డి వీరి జీతాలాను రూ.18వేలకు పేందుకు నివేదికలను తయారు చేయిస్తున్నారని, సుప్రీం కోర్టు కనీస వేతనం రూ.26వేలుఇవ్వాలన్న ఉత్తర్వులను కూడా వీరు లెక్కచేయక పోవటం దారుణమన్నారు. రిటైర్మెంట్ పక్కరాష్ట్ర ంలో రూ.5లక్షలు ఉండగా మనరాష్ట్రంలో కేవలం రూ.50వేలు మాత్రమేని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వారి న్యాయపరమైన డిమాండ్‌ను తీర్చాలన్నారు. వారి ఆందోళణ జరిగినంత కాలం తాము వారికి సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌గౌడ్, సునీల్, లతోపాటూ సిపిఎం, సిపిఐ, పార్టీల నాయకులు ఉన్నారు.

## సీహెచ్‌సీ వైద్య సేవలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాలు, తదితర విషయాలపై శిక్షణలో భాగంగా నిశిత పరిశీలన చేపట్టారు. ముందుగా ఎక్స్‌రే రూమ్‌ను పరిశీలించి రోజుకు ఎంతమంది ఎక్స్‌రే కోసం వస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ల్యాబ్‌ను నిశితంగా అందులో ఏయే టెస్టులు చేస్తున్నారు. ఒక్కొక్క దానికి ఎంత సమయం పడుతుంది రోజుకు ఎన్ని పరీక్షలు నిర్వహిస్తారు అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆపరేషన్ థియేటర్‌లో కూడా ఆమె పరిశీలన చేపట్టి రోజుకు ఎన్ని కాన్పులు చేపడుతున్నారు అదేవిధంగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేస్తున్నారని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా వార్డుకు వెళ్లి రోగులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ ఆరోగ్య కేంద్రంలో సేవలు ఎలా ఉన్నాయి ఏయే పరీక్షలు నిర్వహిస్తున్నారు.. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అని వాకబ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె ల్యాబ్‌లో ప్రత్యేకంగా బీపీ టెస్ట్ చేయించుకున్నారు. ఆమెతో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పెంచలయ్య, డీసీహెచ్‌వో, రమేష్‌నాథ్‌లు కూడా పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటపతి గౌడ్‌తో పాటు ఆయుర్వేద వైద్యులు తదితరులు ఉన్నారు.

## దుడ్డు వరలక్ష్మి పూరిల్లు దగ్ధం...2 లక్షల ఆస్తి నష్టం

**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 18వ వార్డులో నివసిస్తున్న దుడ్డు వరలక్ష్మి పూరిల్లు మంగళవారం అగ్నికి ఆహుతైంది. దాదాపు 2 లక్షల రూపాయల పైచిలుకు ఆస్తి నష్టం వాటిల్లింది. కట్టుబట్టలతో ఆమె ఇద్దరు పిల్లలతో రోడ్డు పాలైంది. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో ఆమె రోదనలు వర్ణణాతీతంగా మారాయి. 15 వేల రూపాయల నగదు, 30 వేల రూపాయలు విలువ చేసే అమ్ముకునే బట్టలు, బంగారు చెవి కమ్మలు, వెండి గొలుసులు, ఇంట్లో వున్న వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఫైరింజన్ మంటల్ని అదుపుచేసింది. ఆ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ శానం హరి, తదితరులు ఆమెను ఓదార్చారు. ప్రభుత్వం వెంటనే అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# దశాబ్దాల రైతుల కల నేరవేర్చాం



**వెంకటాచలం డిసెంబర్ 12 ప్రభాతవార్త** దశబ్దాల కాలంగా రైతులు ఎదురు చూస్తున్న కలం ఎట్టికేలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నేరవేర్చడం జరిగిందిని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండల పరిదిలోని పూడిపర్తి, ఈదగాలి గ్రామంలో మంగళవారం తుపాన్ కారణంగా ఇబ్బందులకు గురైన కుటుంబాలకు మంత్రి కాకాణి చేతులు మీదగా 2500 రూ.నగదు, రేషన్ పంపిణి చేశారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ రాష్ట్రంలో తుపాన్ ప్రభావిత ప్రాంతాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ అన్ని రకాలు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. సర్వేపల్లి నియోజక వర్గంలో 16 వేల గిరిజన, మత్స్యకార కుటుంబాలకు 2500, నగదు నిత్యావసర సరుకులు అందజేశామన్నారు.

**పట్టాలు పంపిణీ**

పూడిపర్తి, 270 రైతులకు 358 ఎకరాలు, ఈదగాలి 247 328 ఎకరాలు భూమికి శాశ్వత హక్కులు కల్పిస్తూ పట్టాలను పంపిణి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల కుటుంబాలకు పట్టాలు చేస్తున్నామన్నారు. దశాబ్దాలు కాలంగా చుక్కల భూముల సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతాంగానికి ఒక్క జీవోతో చుక్కల భూమి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడలేని విదంగా అభివృద్ధి సంక్షేమా కార్యక్రమాలు అమలు చేశామన్నారు. ఈకార్యక్రములో తహశీల్దార్ నరేష్, ఎంపీడివో ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, వేమారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, జిల్లా వైసిపి ఉపాధ్యాక్షులు మందల వెంకటశేషయ్య ప్రభాకర్‌రెడ్డి డక్కలి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సత్వర పరిష్కారమే లక్ష్యం



**నెల్లూరు అర్బన్, డిసెంబర్12, ప్రభాతవార్త** మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆత్మకూరు నియోజకవర్గ సమస్యలపై శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్డీవో, తహాశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించుచున్న జగనన్న చెబుదాం, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వచ్చిన రెవెన్యూ పరమైన అర్జీలను పరిష్కరించడానికి అన్ని విధాలా కృషి చేయాలన్నారు.

గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఏమేరకు అమలు చేశారో మండలాల వారీగా సమీక్షించారు. నిర్ధేశించిన వ్యవధిలోపు అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. నోషనల్ ఖాతాలను ప్రారంభించుటకు ప్రతిపాదనలు తయారు చేయడం, ఖాతా తెరవడానికి సమస్యలున్న గురించి పరిష్కరించాలన్నారు. సాదాబైనామా, ఇనామ్ భూములు, మొదలైన భూసంబంధ సమస్యలను పరిష్కరించుటకు రెవిన్యూ అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలన్నారు. అదేవిధంగా సాగుబడిలో ఉన్న భూమికి అర్హతలు మేరకు హక్కులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ సంబంధిత సమస్యలు పరిష్కరించే క్రమంలో క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఆత్మకూరుశాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండవ విడతలో మూడు వేల ఎకరాలకు పైగా చుక్కల భూముల సమస్యలను పరిష్కరించినందుకు జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆత్మకూరు ఆర్డీవో మధులత, జిల్లా ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ అధికారి హనుమాన్ ప్రసాద్, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలిచిన శాస్త్రవేత్తలు



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు, తదితర ప్రాంతాల్లో ఇటీవల కురిసిన మిచౌంగ్ తుఫాన్ వలన దెబ్బతిన్న వరి, అరటి, తమలపాకు తోటలను మంగళవారం ఆచార్య ఎంజీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ శారదా జయలక్ష్మిదేవి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ఆయా ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న తోటలను పరిశీలించి రైతులను అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహాయ సంచాలకులు డాక్టర్ సి. రమణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంవీ సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ తుఫాన్ వలన దెబ్బతిన్న పంటల రైతులు వెంటనే రైతుభరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. వరిపంట ఎక్కువగా నారుమడులు దశలో దెబ్బతిందని, ఈ రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తుపాన్ వలన పంటలు దెబ్బతిన్న రైతులు శాస్త్రవేత్తలు , వ్యవసాయాధికారులు ఇచ్చే సలహాలు తప్పక పాటించాలన్నారు. ప్రస్తుతం నారుమడిలో నీరు ఉన్నట్లయితే బయటకు తీసివేసి 5 సెంట్ల నారుమడికి ఒక కేజీ యూరియా, ఒక కేజీ పొటాష్ వేసుకోవాలన్నారు. అదేవిధంగా అరటి తోటల్లో గాలికి చెట్టు పడిపోయి ఉన్నాయని, కొంచెంగా వాలిఉన్న చెట్లను కర్రల ఊతంతో నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రస్తుతం పనామా ఎండు తెగులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉండడం వలన రైతులు తప్పనిసరిగా ఒక లీటర్ నీటిలో ఒక గ్రాము కర్బండిజమ్ ద్రావణాన్ని చెట్ల మొదలు దగ్గర తడిచేలా పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారి విశాల్, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వినీత, డాక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# జయహో జగన్ పాదయాత్రకు కోవూరులో ఘన స్వాగతం



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** విజయనగరం జిల్లాకు చెందిన శాసనమండలి సభ్యులు ఇందుకూరు రఘురామరాజు ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో విజయనగరం నుంచి తిరుమలకు చేపట్టిన జయహో జగన్ పాదయాత్ర మంగళవారం కోవూరులోని ప్రవేశించింది. 820 కిలోమీటర్ల మేర 43 రోజుల పాటు సాగనున్న ఈ పాదయాత్రకు కోవూరు ఊరు పొలిమేరల్లో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, తదితరులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిలో ఉన్న షిరిడీ సాయి మందిరంలో ఆలయ ధర్మకర్త రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాదయాత్రగా కోవూరు పురవీధుల్లో బయలుదేరిన ఈ ర్యాలీకి పార్టీ నాయకులు , కార్యకర్తఉ పూలవర్షం కురిపిసూక్త భారీ స్వాగతం పలికారు. పోటీలు పడి శాలువాలతో ఘనంగా ఎమ్మెల్సీని సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ రఘురామరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు.

మరలా ఈ రాష్టానికి జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రంగా కోరుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి అందిస్తున్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు భద్రతా, భరోసా లభించిందన్నారు. విద్య, వైద్య, ఉపాధి రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పార్టీల కతీతంగా చేరుస్తున్నారన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్సీ రఘురామరాజు 820 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేయడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఏ పథకం కావాలన్నా జన్మభూమి కమిటీలకు చేయి తడిపితేనే వచ్చేవని, ప్రస్తుత పాలనలో పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్నారన్నారు. స్థానిక బజార్ సెంటర్‌లో అత్తిపల్లి అనూప్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో స్వాగతం ఏర్పాట్లు చేశారు. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి, మహాత్ముని విగ్రహానికి ఈ సందర్భంగా నేతలు పూలమాలు వేశారు. అనంతరం స్థానిక సాలుచింతల సెంటర్‌లో మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి కోవూరు ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్,, పెదనద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 16న జిల్లాకు రానున్న జనసేన నాయకులు నాగబాబు

**నెల్లూరు, డిసెంబరు12 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు ఈనెల 16న నెల్లూరు నగరానికి రానున్నారు. 16వతేదీ నుండి రెండు రోజులపాటూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నియోజకవర్గాల వారీగా పార్టీనాయకులు, చిరంజీవి యువత సభ్యులు, మోగా అభిమానులతో సమీక్షలను నిర్వహించనున్నారు. నగరంలోని స్దానిక కేవీఆర్ సెంటర్‌లోని రవీంధ్రనాథ్ ఠాగూర్ హాలో 16వతేదీ సర్వేపల్లి, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల ముఖ ్యనేతలు, జనసైనికులు, వీరమహిళలతో సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు మధా ్యహ్నం కావలి, ఆత్మకూరు, ఉదయగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకులతో సమీక్షల్లో పాల్గొననున్నారు. 17వ తేదీ నెల్లూరు నగరం, నెల్లూరు రూరల్, కోవూరు నియోజకవర్గ జనసేన నాయకులు, పార్టీ ముక్యులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో పార్టీని బలోపేటం చేయటం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేయబోయ్యే పోరాటాలు, తెలుగుదేశం, జనసేన కలయిక, ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకోం చేయ్యాల్సిన కసరత్తు, పార్టీలో విభేదాలు తదితర అంశాలను చర్చించనున్నట్లు సమాచారం.



## తుఫాన్ సహాయం నగదు అందజేత



బిట్రగుంట, డిసెంబరు 12 ప్రభాతవార్త: బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం గిరిజన కాలనీలో మంగళవారం ఇటీవల తుఫాన్, భారీ వర్షాల వల్ల ముంపుకు గురైన గిరిజనులకు ప్రభుత్వం మంజూరు చేసిన నగదును గ్రామ సర్పంచ్ గందూరు మంజుల అందజేశారు. కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తుఫాన్ సహాయ నిధులు మంజూరు చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, వైసిపి నేత గందూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాలకు బీరువా బహుకరణ



**కావలి రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త :** కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలకు అదే పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్.కె.అంజాద్ అలి ఆయన తండ్రి స్వర్గీయ అసప్ అలి జ్ఞాపకార్ధం సుమారు 10 వేల రూపాయలు విలువ చేసే బీరువాను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ మాట్లాడుతూ పాఠశాలకు బీరువా అవసరమని గుర్తించి ఎస్.కె.అంజాద్ అలి బీరువాను తన తండ్రి పేరు మీద బహుకరించడం చాలా సంతోషంగా వుందని తెలిపారు. ఆయన సేవా దృక్పదాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంతకుమారి, బి.శార్వాణి, ఐ.శ్రీనివాసులు, వై.రజని, షేక్ సాబిరాబేగం, కె.విజయలక్ష్మి, సుబ్బయ్య,ఏసురత్నం, మహబూబ్ మస్తాన్, జయప్రకాష్, కనకలక్ష్మి, మారమ్మ, ఎన్‌సిసి కేర్‌టేకర్ టి.కొండారెడ్డి, బోధనేతర సిబ్బంది పాల్గొని అంజాద్ అలిని అభినందించారు.

## ఆడుదాం ఆంధ్రపై సమీక్ష సమావేశం



**సైదాపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రపై మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి అన్ని సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని వాటికి సంబంధించి అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మర్లపూడి రైతు భరోసా కేంద్రం పరిశీలన



**సైదాపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మర్లపూడి గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారిణి హైమావతి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆర్‌బీకే పరిధిలో ఉన్న వరి పొలాలు, నిమ్మ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రభుత్వ పథకాలు అందాలంటే తప్పనిసరిగా ఈకేవైసీ ఈ పంటనమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట హార్టికల్చర్ అసిస్టెంట్ మదన్, రైతులు ఉన్నారు.

## మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ



**సైదాపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకానికి సంబంధించి వెంకటగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్‌ఛార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు ఆధ్వర్యంలో సైదాపురంలోని పీకేఎన్ హెచ్‌పీ గ్యాస్ కంపెనీ సమక్షంలో సుమారు 60మంది మహిళలకు మంగళవారం ఉచితంగా గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ ఉజ్వల పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్యాస్ కనెక్షన్లు లేని వారు బీపీఎల్ కార్డు పొంది ఉన్న మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీకేఎన్ హెచ్‌పీ గ్యాస్ కంపెనీ యాజమాన్యం పి.పార్ధసారది, జిల్లా బీజేపీ కార్యదర్శి చాంద్‌భాష, ప్రధాన కార్యదర్శి శ్యాంప్రసాద్, శోభన్, రమణయ్య, గ్యాస్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎడిఎఫ్ వేదిక



**మర్రిపాడు, డిసెంబర్12, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ప్రజల సహాయ సహకారాలతో పార్టీలకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా ఏర్పాటు చేసిన వేదికే ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరమని , ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితోపాటు అందరం భాగస్వాములమై నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మర్రిపాడు మండలం చాబోలులో దుత్తలూరు మోడల్‌స్కూల్‌కు వెళ్ళే చాబోలు, వెంకటాపురం విద్యార్థుల సౌకర్యార్థం ఎడిఎఫ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన బస్సును ఆయన విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ప్రారంభించి సంవత్సరం పూర్తయిందని ఈ వేదిక ద్వారా ఆత్మకూరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ఏర్పాటు చేసినట్లు వివరించారు. నియోజకవర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం , మౌళిక వసతులు కల్పన , ఉద్యోగ అవకాశాల కోసం నైపుణ్యాభివృద్ధి , రైతాంగం కోసం అవసరమైన సలహాలు, సూచనలు అందజేయడం , వీటిన్నింటి కోసం నియోజకవర్గానికి చెందిన బయట ఉంటూ వ్యాపారాలు , ఉద్యోగాలు చేస్తున్న వారందరిని ఈ వేదికపైకి తెచ్చి సాధించామన్నారు. ఎడిఎఫ్ ఏర్పాటుకు ఈరోజు కార్యక్రమం ఒక ఉదాహరణ అన్నారు. వెంకటాపురం, చాబోలు గ్రామాల్లో ఉంటున్న విద్యార్థులు దుత్తలూరు లోని మోడల్ పాఠశాలకు వెళ్ళి చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్న సమయంలో బస్సు ఏర్పాటు చేయాలని కోరారని ఎడిఎఫ్ ద్వారా గ్రామస్తుల సహకారంతో బస్సు ఏర్పాటు చేశామన్నారు. దానికి అవసరమైన నెలవారీ ఖర్చులు గ్రామానికి చెందిన కృష్ణప్రసాద్, గ్రామస్తులు నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు. ఇలా ప్రభుత్వ అభివ ృద్ధితోపాటు ప్రవేటు భాగస్వామ్యంతోడైతే మరింత అభివృద్ధిని సాధించవచ్చని ప్రభుత్వం చేసే అభివృద్ధికి అందరూ సహకారం అందజేస్తే సమస్యలను పరిష్కరించుకుంటూ నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవచ్చని ఇది ఏపార్టీ, ఒక వ్యక్తి నడిపే వ్యవస్థ కాదని ప్రజలందరి సమిష్టి భాగస్వామ్యంతో నడుస్తుందని ప్రజలందరూ ఎడిఎఫ్‌కు సహకారం అందించాలని , అభివృద్ధి పనుల సహాయం పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ఈసందర్భంగా వైసిపి నాయకుడు దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## భారీస్థాయిలో అన్నదానం



**పాటూరు( కోవూరు), డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కోవూరు మండలం పాటూరు గ్రామంలో భారీస్థాయిలో విద్యార్థులకు, వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న వారికి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు, గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి, వైసీపీ నేతలు ఆదిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కేతా మల్లికార్జున, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## తుఫాన్‌లో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన అధికారులు



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పడుగుపాడు , రాళ్లమిట్ట, ఇనమడుగు ప్రాంతాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఇళ్లను మంగళవారం కోవూరు తహసీల్దార్ పద్మజ, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్యలు నిశితంగా పరిశీలించారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ల నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపడం జరుగుతుందన్నారు.

## కళా ఉత్సవ్ 2023లో జేబీఆర్ విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని పల్లిపాడు డైట్ కళాశాలలో సోమవారం జరిగిన కళా ఉత్సవ్ 2023 వేడుకల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి మూడు విభాగాల్లో జిల్లా స్థాయిలో బహుమతులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి తెలిపారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి కె. రుష్యేంద్ర మారుతి ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించారన్నారు. ఎస్‌కే మమన్‌తాజ్ ఓకల్ మ్యూజిక్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారన్నారు. అదేవిధంగా 8వ తరగతి విద్యార్థి ఎన్. నవ్యసాయి క్లాసికల్ డాన్స్‌లో ద్వితీయ స్థానం సాధించి తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## ఉదయగిరిలో కదంతొక్కిన నాలుగు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు




**ఉదయగిరి, డిసెంబర్12, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి పట్టణంలో సిపిఐ కార్యాలయం నుండి ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఉన్న శిశు సంక్షేమ కార్యాలయం వరకు సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించి ఆందోళన వ్యక్తం చేశారు.సిపిఐ నాయకులు కాకు వెంకటయ్యఆధ్వర్యంలో సిఐటియు కార్మిక సంఘాల అనుబంధ సంస్థలతో కలిసి భారీగా అంగన్‌వాడీ కార్యకర్తలు కథంతొక్కారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కాపు వెంకటయ్య మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో భారీగా చేరిన అంగన్‌వాడీ కార్యకర్తలు సిపిఎం జెండాలతో తమ నిరసనను వ్యక్తం చేశారు.తమ ఇచ్చిన నిజాయితీగల హామీలను వెంటనే అమలు చేయాలని శిశు సంక్షేమ కార్యాలయం ఎదుట కూర్చుని ధర్నాకు దిగారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి



**ఉదయగిరి, డిసెంబర్12, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో గల స్త్రీ శక్తి భవన్‌లో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి విధివిధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య,హౌసింగ్ డిఈ రామకృష్ణ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఉదయగిరి మండల సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు ,ప్రధానో పాధ్యాయులు, సచివాలయ సిబ్బందికి జరగబోయే క్రీడలయందు క్రీడాకారులకు ఏర్పాటు చేయాల్సిన వసతులు,క్రీడా మైధానాలు పరిశీలించి ఆయా గ్రామాల నుండి వచ్చే క్రీడాకారులకు క్రీడల సమయంలో వైద్యానికి సంబంధించిన సదుపాయాలు,ఆహారం,నీరు తగిన విధంగా అందుబాటులో ఉండేలా చూడాలని వారికి సూచించారు.క్రీడాకారుల మధ్య స్పోటివ్ భావనతో ప్రశాంత వాతావరణంలో క్రీడలు జరిగే విధంగా నోడల్ అధికారుల పర్యవేక్షణలో తగిన సూచనలు తీసుకుని వాటిని పకడ్బందీగా అమలైయ్యే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## వెంగల్‌రావునగర్ సచివాలయంలో వై నీడ్ జగన్ ఫర్ ఏపీ కార్యక్రమం



**ఉదయగిరి, డిసెంబర్12, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని వెంగల్‌రావునగర్ సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఎంపిడివో డి.ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భారీగా హాజరైన గ్రామప్రజలకు ఉద్దేశించి మండల కన్వీనర్ సీఎమ్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి అందాలంటే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని ఎలాంటి అవినీతికి తావులేకుండా లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా నగదునుఅందించిన ఏకైక సీఎం జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు.విద్య,వైద్యం,సంక్షేమం లాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల వద్దకే ప్రతి పథకం వచ్చేలా వ్యవస్థను నడిపించి సచివాలయాలు,వాలంటీర్ల ద్వారా ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఖచ్చితంగా మరోసారి ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.ఈకార్యక్రమంలో వెంగల్‌రావునగర్ సర్పంచ్ తిరుపతయ్య,గండిపాలెం సర్పంచ్ గొల్లపల్లి కల్పన,పంచాయతీ కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి,విఆర్వో వి.వెంకటేశ్వర్లు,బాలినేని శ్రీను,తోటా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు విత్తనాలు పంపిణీ



**విడవలూరు, డిసెంబర్12, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరి నారుమళ్ళు నీటి మునిగి దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం 80%సబ్సిడి కింద వరి విత్తనాలు రైతులకు పంపిణీ చేయడం జరిగిందని మంగళవారం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న నారుమళ్ళు దానికి సంబంధించి ప్రభుత్వం నుండి కేఎన్‌ఆర్ 16 38 అనే వరి వంగడం రైతులకు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పూడ్ల అచ్యుత్‌రెడ్డి,బెజవాడ గోవర్ధన్‌రెడ్డి,పాశం శ్రీహరిరెడ్డి,కాటంరెడ్డి,కోటంరెడ్డి,నవీన్‌రెడ్డి,ఉప్పలమర్తి రవీంధర్‌రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్‌లు ఒప్పుకునేంత వరకు సమ్మె విరమించేది లేదు



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని, తాము ఇచ్చిన డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వై. సుజాతమ్మ తెలిపారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు , ఆయాలు అంగన్‌వాడీ కేంద్రాలుకు తాళాలు వేసి నిరవదిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యుటీని మన రాష్ట్రంలోనే అమలు చేయాలన్నారు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ కటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి భీమా అమలు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు విజయమ్మ, తదితరులు ప్రసంగించారు. ఈ ధర్నాలో కోవూరు ప్రాజెక్టు పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చి మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## గీతాంజలి సీఎస్ఈ విభాగానికి ఏసీఎం సభ్యత్వం



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలోని సీఎస్ఈ విభాగానికి ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ సొసైటీ ద్వారా అసోసియేషన్ ఫర్ కంప్యూటింగ్ మిషనరీలో సభ్యత్వం లబించడం తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సూబ్బరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తమ కళాశాలలో సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు నాల్గవ సంవత్సరం విద్యార్థులు పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. వీటితో పాటు క్రీడల్లో కూడా తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా నాలెడ్జ్ నాకౌట్ 2023 అనే క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ సీఎస్ఈ విభాగాధిపతి వి. గాయత్రి, అధ్యాపకులు డాక్టర్ రజని, విద్యార్థులు ఉన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి మొక్కు తీర్చుకున్న మేకపాటి



**ఉదయగిరి, డిసెంబర్12, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరికి సమీపానగల స్వయంభు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సోమవారం అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన ఆయన 101టెంకాయలను కొట్టి మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి అంటే తనకు యనలేని భక్తి,చాలా నమ్మకం అని నేడు ఆంజనేయస్వామినిద దర్శించుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.స్వామిని దర్శించుకున్న ఆయన తమలపాకులతో వివిధ రకాల పూలు,గారెలతో నైవేధ్యం అందించి భక్తిశ్రద్ధలతో ఏకశిల ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు.ఇదే క్రమంలో రాజగోపాల్‌రెడ్డి స్వామి దర్శనానికి వచ్చారని తెలిసి కొంతమంది విద్యార్థులు ఆయనను కలిసి తమగ్రామం నుండి స్కూల్‌కి నడిచి వెళ్లడానికి చలా ఇబ్బందిగా ఉందని బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తిచేశారు.వెంటనే ఆయన ఉదయగిరి డిపో మేనేజర్‌తో మాట్లాడి బస్సు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విద్యార్థినీ విద్యార్థులు కోరిన వెంటనే సమస్యను పరిష్కరించినందుకు విద్యార్థులు,గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేత్రదానం

**విడవలూరు, డిసెంబర్12, ప్రభాతవార్త :** విడవలూరు హరిజనవాడలో కొగొల్లు సువార్తమ్మ(70) సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందగా ఆమె నేత్రాలను కుటుంబసభ్యులు స్వచ్ఛందంగా నేత్రదానం చేశారు.మనసేవాసంస్థ సహకారంతో నెల్లూరు మాదరన్ ఐ హాస్పిటల్ నేత్రాలను ఐ టెక్నిషియన్ నాగేశ్వరరావు సేకరించారు.ఈ కార్యక్రమంలో దేవళ్ల శ్రీనివాసులురెడ్డి,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్‌లో రోగులకు పండ్లు,రొట్టెలు పంపీణి



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రభుత్వ వైద్యశాలలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ,ఇస్కపాళెం నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి,ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు,రొట్టెలు పంపీణి చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు అభివృద్దికి నిర్వచనం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అని ప్రశంసించారు. ఆయన జన్మదినం మన జరుపుకోవడం ఆనందించ దగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యానాదిరెడ్డి,బిట్రగుంట ప్రమీలమ్మ,బట్టా ప్రవల్లిక,చింతం చలపతి హాస్పటల్ సూపరెండెంట్ పద్మావతి,డాక్టర్లు,సిబ్బంది పాల్గోన్నారు.

## రైతులకు పట్టాలు పంపీణి



**కలువాయి డిసెంబర్ 12 ప్రభాతవార్త** 20 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటు ధరఖాస్తు పట్టాలు కలిగి ఉన్న రైతులకు మంగళవారం కలువాయిలోని ఉమామహేశ్వరీ కల్యాణ మండపంలో పట్టాలు భూమి పట్టాలు పంపీణి కార్యక్రమాన్ని తహసిల్దారు జి.స్వర్ణ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అర్హులకు భూమి పట్టాలు పంపీణి చేశారు.కార్యక్రమంలో నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూమి పట్టా పంపీణి కార్యక్రమంలో 20 సంవత్సరాల నుండి భూమి సాగు చేసుకుంటు ధరఖాస్తు పట్టా కలిగి ఉండి అర్హులైన రైతులందరికి విక్రయం చేసుకునే హక్కును కల్పిస్తు 649 మంది రైతులకుపట్టాలు అందించడం జరిగిందని అన్నారు. అర్హులకు అందించే పట్టాల పంపీణిలో జాబితాలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు పంపీణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పేర్కున్నారు.ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ మాదాస్‌యజ్ఞపవన్, సంబందిత అధికారులు పాల్గోన్నారు.

## సిబ్బంది సమ్మెతో మూతబడ్డ అంగన్‌వాడీ కేంద్రాలు

**బిట్రగుంట, డిసెంబరు 12 ప్రభాతవార్త** రాష్ట్రంలో అంగన్‌వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం నుంచి తలపెట్టిన నిరవధిక సమ్మెతో మండలంలోని 78 అంగన్‌వాడీ కేంద్రాలు మూతబడ్డాయి. 78 మంది అంగన్‌వాడీ వర్కర్లు, అంగన్‌వాడీ సహాయకులు 78 మంది సమ్మెలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. తమ డిమాండ్ల కోసం అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకులు చేపట్టిన సమ్మెకు సిఐటియు విభాగం తమ సంపూర్ణ మద్దతు తెలిపింది.

## ఆల్తూర్తి తుఫాన్ బాదితులకు నిత్యావసర సరుకులు పంపీణి



**పొదలకూరు డిసెంబర్ 12 ప్రభాతవార్త** మండలంలోని ఆల్తూర్తి గ్రామంలో మంగళవారం తుఫాన్ బాధితులకు గ్రామ ఉపసర్పంచ్ ఖాదర్‌భాషా నిత్యావసర సరుకులు పంపీణి చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదేశాలతో విఆర్‌ఒ సురేష్ ,డీలర్ తచ్చురు ప్రసన్నతో కలిసి ఖాదర్‌భాషా బాధితులకు బియ్యం,నూనె,యర్రగడ్డలు,పంపీణి చేశారు.ఈ సందర్భంగా ఖాదర్‌భాషా మాట్లాడుతు మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఆల్తూర్తి గ్రామంలో ఎస్‌టి కాలనీలో పలువురు ఇండ్లలో నీరు చేరడంతో నిరాశ్రులైయ్యారు.అటువంటి వారిని గుర్తించి వారికి ఉచితంగా ఆఘమేఘాలమీద ప్రభుత్వ యంత్రాంగం సరుకులు పంపీణి చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.గ్రామంలో జరిగిన తుఫాన్ బాధితుల కష్టాలను తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తక్షణం మండలాధికారులను గ్రామానికి పంపి నష్టాన్ని అంచనా వేయించి నిరాశ్రయులకు ఆశ్రమం కల్పించి మా గ్రామం మీద శ్రద్ద వహించిన మంత్రికి గ్రామస్తుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని,అలాగే మంత్రి ఆదేశాలతో అధికార యంత్రాంగం తమ గ్రామానికి విచ్చేసి విపత్తు సమయంలో తమకు అండగా ఉన్నందుకు ఉద్యోగులందరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో విఆర్‌ఒ సురేష్ ,డీలర్ తచ్చూరు ప్రసన్న, గ్రామస్తులు పాల్గోన్నారు.

## సచివాలయం పరిశీలించిన తహసిల్దారు



**సీతారామపురం డిసెంబర్ 12 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సీతారామపురంలోని బిట్-2 సచివాలయంను తహసిల్దారు ఎం.వి కె సుధాకర్‌రావు ఆఖస్మికంగా తనీఖి చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు సచివాలయం సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది బయెమెట్రిక్ హాజరు విధిగా వేయాలని డ్రస్‌కోడ్ తప్పక పాటించాలని సూచించారు. ప్రతి రోజు సాయింత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన కార్య క్రమం నిర్వహించాలని అన్నారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉంటు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు.పలు సమస్యలపై సచివాలయాలకు వస్తున్న ప్రజ ల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలిగి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు.అనంతరం పలు రిజిష్టర్లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ,సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో బిట్-2 సచివాలయం సెక్రటరీ జీవన్, విఆర్‌ఒ మనోహార్,తదితరులు పాల్గోన్నారు.

## ఎన్‌ఆర్‌ఇజిఎస్ సోషల్ ఆడిట్ ప్రజావేదిక



**బిట్రగుంట, డిసెంబరు 12 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 16 పంచాయతీలలో ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై ప్రజావేదిక నిర్వహించారు.ఇటీవల ఆయా గ్రామ పంచాయతీలలో చేపట్టిన పనులపై గ్రామ సభలు నిర్వహించి జమా ఖర్చులపై ఈ ప్రజావేదికలో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి వెంకట్రావు, అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి సురేష్‌బాబు, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఎంపిడివో వెంకట సుబ్బారావు, ఎపిడి మృదుల, 16 పంచాయతీల్లోని ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## అనాధశ్రమంలో దుప్పట్లు,చీరలు పంపీణి



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** క్రిస్మస్ ని పురస్కరించుకొని సిఆర్‌పిఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ రాష్ట్ర ప్రధానకార్యదర్శి , క్రీమ్ స్వచ్ఛంధసేవా సంస్థ వ్యవస్థాపకలు తడసిన ఇజ్రాయిలు రేబాలలోని ఆషాదీప్ అనా ధశ్రమంలో మహిళలకు చీరలు, పురుషులకు దుప్పట్లు ,చొక్కాలు పంపీణి చేశారు. క్రీమ్ సంస్థ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు చేయడం జరిగిందని క్రిస్మస్ సందర్భంగా కేవలం పండుగ సంబరాలు కాకుండా వృద్దులకు,అనాధలను ఆదరించినపుడే నిజమైన సంతోషం ఆనందం ఉంటుందని నిర్వాహకులు ఇజ్రాయిల్ తెలిపారు. నిర్వాహకులు శేషాద్రి,వృద్దులు,పురుషులు,స్త్రీలు పాల్గోన్నారు.

## 15న ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**బిట్రగుంట, డిసెంబరు 12 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం గ్రామంలో పోలేరమ్మ గుడి వద్ద పసుపులేటి సుధాకర్‌రావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 15న ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు తెలిపారు. కావలికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. కావున ఈ సదవకాశాన్ని చుట్టుపక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మండల భవిత కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**బిట్రగుంట, డిసెంబరు 12 ప్రభాతవార్త** బోగోలు మండల భవిత కేంద్రం నందు మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు పి.పెంచల నరసింహారావు, జయమ్మ,కోవూరుపల్లి గిరిజన కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిత్య పూజయ్య, భవిత కేంద్ర ఉపాధ్యాయిని గాయత్రిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం గల విద్యార్థులు అన్ని రంగాలలో చాలా చక్కగా రాణిస్తారని అందుకు వారి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. భవిత కేంద్రంలోకి పిల్లల్ని చేరిస్తే ప్రభుత్వం అన్ని సదుపాయాలు వారికి కల్పించి ఇతర విద్యార్థులాగే వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల గల పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని కళ్యాణితో పాటు ఫిజియోథెరపిస్ట్ స్వర్ణలత, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టంపై అవగాహన సదస్సు



**బిట్రగుంట, డిసెంబరు 12 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని కప్పరాళ్ళతిప్ప డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల సంక్షేమ పాఠశాలలో మంగళవారం కావలి మండల లోక్‌అదాలత్ ఆధ్వర్యంలో మానవ హక్కులు, విద్యా హక్కు చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో లోక్‌అదాలత్ లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో చెడు ప్రభావాలను వీడి మంచిగా మెల గాలని, బాలికలకు ఉన్న చట్టాలు గురించి వివరించారు. పాఠశాల స్థాయి నుంచి క్రమశిక్షణతో చదువుకొని సామాజిక స్పృహతో మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఆకాంక్షించారు. లోక్‌అదాలత్ సభ్యులు యం.మాల కొండారెడ్డి మాట్లాడుతూ సమాజంలో నానాటికి హరించుకుపోతున్న మానవ హక్కులను ప్రభుత్వం కాపాడి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సుగుణమ్మ బృందాన్ని సత్కరించిన ఏటూరి రామిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్



**కావలి రూరల్, డిసెంబరు 12 ప్రభాతవార్త** ఏటూరి రామిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాసరి సుగుణమ్మ బృందాన్ని ఘనంగా సత్కరించారు. కార్తీక మాసం నెల రోజుల పాటు కావలి పెద్దచెరువు వద్ద వున్న శ్రీ మహాకాళేశ్వర దేవస్థానానికి కావలి నలుమూలల నుండి వచ్చిన భక్తులకు నిత్యాన్నదానం నిర్వహించుటలో సుగుణమ్మ బృందం సేవలు అందిందించారు. అంతేకాకుండా గతంలో కరోనా సమయంలో సుగుణమ్మ బృందం 25 మందికి 55 రోజులు విరామం లేకుండా స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొంది. ఆ బృందం సేవలను గుర్తించి ఏటూరి రామిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు రామిరెడ్డి దాసరి సుగుణమ్మను దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యం.మాలకొండారెడ్డి, గుడ్లూరు ప్రకాశరావు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, డి.కె.శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో ఆర్టీసీ కార్మికులు ధర్నా




**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రభుత్వం విలీనం చేసుకున్న తర్వాత కార్మికులను రకరకాల వేధింపులకు గురి చేస్తున్నారని ఆర్టీసీ కార్మికులు దుయ్య బట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కావలి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల పేరుతో బదిలీలు, ప్రమోషన్లు నిలిపివేశారన్నారు. ఉద్యోగ భద్రత కరవైందన్నారు. ఆర్టీసీ కార్మికులను రకరకాల పద్ధతులలో వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఎర్ర బ్యాడ్జిలతో నిరసనలు వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వయిజర్ ఇ.బి.యస్.మణ్యం, డిపో అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, కార్యదర్శి టి.ఆర్.ఎన్.రెడ్డి, గ్యారేజి కార్యదర్శి ఎస్.కె.ఎ.కలాం, గ్యారేజి అధ్యక్షులు పి.వి.రావు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రష పిసిసి అధ్యక్షుడిగా రుద్రరాజు సేవలు అభినందనీయం



**ఉదయగిరి,డిసెంబర్12,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా నేత సోము అనిల్‌కుమార్‌రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు పార్టీకి అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా పదవి చేపట్టి ఏడాది దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్‌పార్టీలో దశాబ్ధాలపాటు రుద్రరాజు సేవలందించారని బాధ్యతగల కార్యకర్తను గుర్తించిన అదిష్టానం ఆయనకు పిసిసిపదవిని అందించిందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి రుద్రరాజు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని ఆయన తెలిపా రు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ,యువనేత రాహుల్ గాంధీ సారధ్యంలో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని తెచ్చుకుంటుందని,ప్రజలు ఖచ్చితంగా మరళా కాంగ్రెస్‌పార్టీని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు.భారతదేశానికి,రాష్ట్రానికి సుస్థిరమైన పాలన కావాలంటే రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా చేసుకుని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలని అనిల్‌కుమార్‌రెడ్డి సూచించారు.

## సమస్యలపరిష్కారం కోసం సమ్మెకు దిగిన అంగన్‌వాడీలు

**ఆత్మకూరు,డిసెంబర్12,ప్రభాతవార్త** :ఆత్మకూరులో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తమ సమస్యలుపరిష్కారంకానందున మంగళవారం సమ్మెకు దిగారు. వారంతా స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వారంతా విధులకు హాజరుకాకుండా నిరవధిక సమ్మెకు దిగారు. అనాదిగా ఎన్నిదపాలు వివన్నవించినా, ఆందోళనలు చేసినా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించలేదని, న్యాయమైన కోర్కెలను ఆమోదించలేదని, డిమాండ్లను పరిష్కరించలేదంటూ వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, పసహాయకులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీసవేతనాలు చెల్లించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ తదితర డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని వారంతా ముక్తకంఠంతో కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, జిల్లా కౌలురైతుసంఘ ఉపాధ్యక్షుడు గంటా లక్ష్మిపతి, అంగన్‌వాడీ వర్కర్స్ అం డ్‌హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ, ఎస్.విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి,విజయలక్ష్మి, విజయమ్మ, పుష్పకళ,రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, వేణుమాధవి, జమీలా, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కారకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## నేడు తిమ్మారెడ్డిపల్లి లో గడపగడపకు మన ప్రభుత్వం

**వరికుంటపాడు,డిసెంబర్ 12,ప్రభాతవార్త** : గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమము బుధవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయం పరిధిలో జరుగుతుందని వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు,మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్ లు తెలిపారు.ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొంటారన్నారు.ఈ కార్యాక్రమము ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతుందనీ కాబట్టి మండలంలోని పార్టీ నేతలు,ప్రజా ప్రతినిధులు,సచివాలయాల కన్వీనర్లు,గృహ సారధులు,కార్యకర్తలు, అన్ని శాఖల అధికారులు హాజరై కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.

## పంచాయతీకార్యదర్శి హఠాన్మరణం



**వింజమూరు,డిసెంబర్12,ప్రభాతవార్త** :వింజ మూరు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వ హిస్తున్న బంగారు శ్రీనివాసులు (54) సోమవారం మృతిచెందారు. వింజమూరుకు 5నెలల క్రితం బదిలీపై వచ్చిన ఆయన విధినిర్వహణలో ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ పంచాయతీ అభివృద్ధిలో ఎ్‌లు మార్పులను చేపట్టారు. సోమవారం గుం టూరు జిల్లా తెనాలి నుండి విధుల నిర వ్వహణకు వింజమూరు వస్తున్న సమయంలో గుండెనొప్పి రావడం వెంటనే సమీప హాస్పిటల్‌కు తీసుకె ళ్ళారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. విష యం తెలుసుకున్న వింజమూరు ఎంపిడిఒ రాజేష్‌బాబు, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, వింజమూరు లోని పలు సచివాలయాల కార్యదర్శులు నాగిరెడ్డి ,నరేంద్ర, సందీప్ ,రమాదేవి, జూనియర్ సహాయకులు , పంచాయతీ సిబ్బంది చంద్ర, రాము, ప్రభాకర్, సునీల్, అనిల్ కార్యదర్శి స్వగ్రామానికి వెళ్ళి శ్రీనివాసులు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నీరు ఇవ్వకపోతారా అన్న ఆశతోమాత్రం వరినాటు వేయవద్దు

**జలదంకి,డిశంబర్12,ప్రభాతవార్త**:ప్రస్తుత రబీసీజన్‌లో వర్షాభావ పరిస్తితులవల్ల సకాలంలో నారుమడులు,వరినాట్లు వేసుకోలేక రైతన్నలు దిగాలు చెందుతున్న తరుణంలో మిచౌల్‌తుఫానుతో చెరువులు కాలువలలో కొంతనీరు వచ్చివచ్చిచేరింది.అయితే వరిసాగుకు సరిపడా నిల్వలు మాత్రంలేక లేవన్నది వాస్తవం .ఈదశలో జలదంకి మండలంలోని రైతులు నారుమడులు,నాట్లకు శ్రీకారం చుడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వింజమూరు సహాయవ్యవసాయ సంచాలకులు రామిరెడ్డి,మండల వ్యవసాయాదికారిణి సైలజ తెలిపారు.సాగుకు సరిపడ నీరులేకుండా,సంబందిత ఉన్నతాదికారులనుంచి సాగునీరు వుదు దలచేస్తామన్న స్పష్టమైన ప్రకటనరాకుండ రైతాంగం నారుమడులు,నాట్లు వేయవద్దని వారు నేడొక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.అలాకాకుండ ఎవరో ఏదోచెప్పారనో, సోమశిల జలాలు రాకపోతాయా అన్న ఆశతోమాత్రం నడుంవంచి నష్టాలపాలు కావద్దని వారు కోరారు..కావున గమనించాలని వారు విజ్ఞప్తిచేశారు.

## పటిస్టాత్మకంగా ఆడుదాం ఆంద్ర



**జలదంకి,డిశంబర్12,ప్రభాతవార్త**:రాష్ట్ర ప్రభుత్వం తొ లిసారిగ నిర్వహించనున్న ఆడుదాం ఆద్ర క్రాడోత్స వాన్ని ప్రతిస్టాత్మకంగ చేపడుతున్నట్లు జిల్లాపరిషత్ సిఇఒ బూపతి చిరంజీవి పేర్కొన్నారు.స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయ సమావేశపు హాలులో మంగళవారం ఆయన దీనిపై సమావేశం నిర్వహిం చా రు. ఈసందర్బంగ ఈనెల 15నుంచి మొదలయ్యే ఆటల కార్యక్రమంలో పాల్గొనే క్రీడాకారులు,ఇప్పటివరకు ఎన్ని టీము లునమోదు అయ్యాయి,చేపడుతున్న చర్యలగూర్చి అడిగితెలుసుకున్నారు.ఆయా సచివాలయాల పరిది లో సమీక్షచేసి సంతృప్తి వ్యక్తంచేశారు.ఈసం దర్బంగ ఆయన మాట్లాడుతు పల్లెసీమలనుంచి ప్రతి భావంతులైన ఆణిముత్యాలను వెలికితీయడమే అక్ష్యంగ ఉత్సవాలకు శ్రీకారంచుడుతున్నట్లు తెలియజేశాడు.సచివాలయాల పరిదిలో 5క్రీడాంశాలు చేపట్టి అనంతరం మండలస్తాయి అనంతరం ఉత్తమజట్లను నియోజకవర్గ పరిదిలో జరిగే పోటీలకు ఎంపికజేయడం జరుగుతుందని వివరించారు.దీనికి అందరు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు.ఈసమీక్షలో ఎంపిడిఒ శింగయ్య,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న బైక్ ర్యాలీ



**కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కోవూరు వైసీపీ నాయకులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి ..సాయియశ్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వంద బైక్‌లు, వంద ఆటోలతో చేపట్టిన ర్యాలీ ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. స్థానిక జాతీయ రహదారిలోని వైఎస్సార్ విగ్రహం నుంచి బయలుదేరిన ఈ ర్యాలీ కోవూరు పురవీధుల్లో ప్రధాన రహదారిలో కొనసాగింది. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి, మహాత్ముని విగ్రహానికి ఈ సందర్భంగా నేతలు పూలమాలు వేశారు.

## సంక్షేమ అభివృద్ధి వైసీపీ ప్రభుత్వంలోనే



**వేగూరు( కోవూరు,) డిసెంబరు 12ప్రభాతవార్త :** ఒక వైపు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని కోవూరు ఎంపీపీ టి. పార్వత్తి, తెలిపారు.కోవూరు మండలం వేగూరు గ్రామంల మంగళవారం ో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు, జగనన్నే మా నమ్మకం కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్ట సుఖాలను తెలుసుకుని అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చడమే కాకుండా ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఐదు సంవత్సరాలు పరిపాలించిన ఓ మహనీయుడు ఈ రాష్ట్రాన్ని అప్పులమయం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వెళ్లాడన్నారు. అందుకే ఆ వ్యక్తిని ప్రజలు ఛీకొట్టి 151 స్థానాలను వైసీపీకి ఇచ్చారన్నారు. అటువంటి వ్యక్తి మరలా ముఖ్యమంత్రి కావాలనే తపనతో వస్తున్నాడని అటువంటి మాయలోడిని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ఇంటి ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. అటువంటి వ్యక్తికే మరలా పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం వందల కొద్దీ వాగ్దానాలు చేసి ఒక్క వాగ్దానం కూడా నెరవేర్చకుండా లక్షల కోట్లు అప్పు పెట్టి వెళ్లిందన్నారు. ఇటువంటి సమయంలో ముఖ్యమంత్రిగా బాధ్యత స్వీకరించిన జగన్‌మోహన్‌రెడ్డి లోటు బడ్జెట్‌లో ఉన్నా కరోనా కారణంగా ఆర్థిక సంక్షభం ఏర్పడినా లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి ఏపీలో తలసరి ఆదాయాన్ని గత ప్రభుత్వ పాలనలో 17వ స్థానంలో ఉండగా ప్రస్తుతం దానిని 9వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. మండల పార్టీ కన్వీనర్ సుబ్బారెడ్డి, మాట్లాడుతూ ముఖ్యంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా ఇంటి ముంగిటికే పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. అదేవిధంగా గ్రామ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి దీంతో పాటు వైఎస్సార్ పీపుల్స్ క్లినిక్‌లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి ఆరోగ్య, సంక్షోభ కార్యక్రమాలు ప్రజల ముంగిటికే తెచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గతంలో పింఛన్ కోసం గంటల తరబడి ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ప్రతి నెల1వ తేదినే వేకువజామునే ఇంటి తలుపు తట్టి పథకాలు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 87 శాతం మంది కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు.. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడమాట్లాడుతూ..భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు లక్షల కోట్లు ఖర్చు పెట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లుతో కలిసి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిలో లక్ష రూపాయల నుంచి 10 లక్షల వరకు ప్రభుత్వం ద్వారా నిధులు నేరుగా వారి ఖాతాలో జమ చేసిన పరిస్థితి గతంలో ఏ ప్రభుత్వంలో లేదన్నారు. పేద , బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అటువంటి వ్యక్తి మరలా పాలనలోకి వస్తేనే ఈ పథకాలు అమలు అవుతాయన్నారు.

## ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయండి

**వరికుంటపాడు,డిసెంబర్ 12,ప్రభాతవార్త :** ఈ నెల 15 వ తేది నుండి రాష్ట్ర ప్రభుత్వం యువ తలోని ప్రతిభను గుర్తించి,క్రీడా స్ఫూర్తిని పెం పొందించేలా ఆడుదాం-ఆంధ్రా కార్యాక్రమాన్ని చేపట్టిందనీ కందుకూరు డిఎల్‌డిఓ పద్మజా అన్నారు.స్ధానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఈ కార్యక్రమము పై మండల అధికా రులు,పంచా యతీ కార్యదర్శు లు,వ్యా యామ ఉపాధ్యా యులతో సమీక్ష ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 వ తేది నుండి 29 తేది వరకు ఆడుదాం-ఆంధ్రా ను ప్రతి సచివాలయం పరిధిలో క్రీడా పోటీలను నిర్వహించాలనీ,అందుకు అవసరమైన గ్రౌండ్‌లను సిద్ధం చేయాలనీ సూచించారు.15 వ తేది జిల్లా అధికారులు ఇచ్చిన షెడ్యూలు ప్రకారం పోటీలను నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమములో స్ధానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులు చేసి విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమములో తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున,ఎంపిడిఓ శ్రీదేవి,ఎంఈఓ షేక్ షాపుద్దిన్,పిడి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** కార్తీకమాసం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కాశీపాళెంలో స్దానిక భద్రావతి సమేత భావనా ఋషీశ్వర స్వామి దేవస్దానం లో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ నిర్వహించిన ఈ కళ్యాణానికి పెద్దఎత్తున మహిళలు పాల్గోన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

## అట్టహాసంగా ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను కోవూరు నియోజకవర్గం యూత్ ఆద్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో గాందీబొమ్మ వద్ద కేకున్ కట్ చేసి పెద్దఎత్తున బాణాసంచిని కాల్చారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా సీనియర్‌నాయకులు మేనకూరు సీతారామరెడ్డి, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్‌యాదవ్, బిట్రగుంట ప్రమీలమ్మ, షేక్ షకిలాబేగం, యిన్నమూరి నరసింహరావు , బట్టా విల్సన్ , మహిళా నాయకురాలు బట్టా ప్రల్లిక, యూత్‌నాయకులు అవినాష్‌రెడ్డి, పలువురు వైసిపినాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోని సంబరాలు నిర్వహించారు.

## ఎమ్మేల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేరు మీద జొన్నవాడలో పూజలు

**బుచ్చి డిసెంబర్ 12 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి సన్నిధిలో ఆలయ ఛైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు పూజలు నిర్వహించారు. ఎమ్మేల్యే పేరుతో స్వామి వారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీకామాక్షితాయి అమ్మవారికి శ్రీచక్రనవావరణ పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇఒ విరుపార్శుల గిరికృష్ణా పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్ల కోసం సమ్మె



**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కావలిలో నిరవధిక సమ్మె చేపట్టారు. సిఐటియు అనుబంధ సంఘమైన అంగ న్‌వాడీ టీచర్లు, హెల్పర్లు నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా ఈ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్. కె. రెహనాబేగం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యల్ని నాలుగున్నరేళ్లుగా పరిష్కరించకపోవడంతో సమ్మె చేపట్టా ల్సి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పరిష్కరించలేదన్నారు. నవరత్నాలపాలన, అక్కచెల్లెమ్మల పాలన అంటూ మోసగిస్తున్నారన్నారు. అతి తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేయిస్తున్నారన్నారు. వారి సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరికలు చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ టీచర్ల, హెల్పర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. సమస్యల పరి ష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేసినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. సమ్మెకు సిఐటియు పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. మా ల్యాద్రి, సిఐటియు పట్టణ కార్యదర్శి కృష్ణమోహన్, యూనియన్ నాయకులు రఘురావమ్మ, గాయత్రి, సుభాషిణి, పెంచలమ్మ, సుకన్య, పరిమిళ, హిమబిందు, నిర్మల, కావలి అర్బన్ నాలుగు మండలాలలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న నారుమళ్లను పరిశీలించిన వ్యవసాయదికారి



**వెంకటాచలం డిసెంబర్ 12 ప్రభా తవార్త** తుపాన్ కారణంగా దెబ్బతిన్న పం ట పోలాలను వెంకటాచలం మండల వ్యవసాయదికారి హరి కరుణాకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. మం డలంలో నారుమళ్లు దెబ్బతిన్న రైతులకు 80శాతం సబ్సిడితో రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు అందజేశమన్నారు నాట్లు దెబ్బతిన్న పోలాలకు అంచనాలు తయారు చేసి నివేదికను జిల్లా అదికారులకు అందజేశయటం జరుగుతుందన్నారు. ఎరువులు యూరి య, ఆర్‌బికే కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

## నిర్విరామంగా కొనసాగుతున్న రెడ్‌క్రాస్ సహాయక సేవలు



**నెల్లూరు, డిసెంబరు12 ప్రభాతవార్త-విద్య** తుఫాను బాధితులను ఆదుకునేందుకు రెడ్‌క్రాస్ చేపట్టిన సహా యక చర్యలు, సేవలు నిర్విరామంగా ఆరవ రోజు కూడా కొనసాగాయి. ఇందులో భాగంగా మంగళ వారం నగరంలోని స్దానిక 45వ డివిజన్ పరిదిలోని రామూర్తినగర్ రైల్వే ట్రాక్ పక్కన నివశిస్తున్న 52 నిరుపేద కుటుంబాలకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఛైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారి సభ్యులతో కలిసి నిత్యావసర వస్తువులైన బియ్యం, వంటపాత్రలు, బెడ్‌షీట్స్, టార్పలిన్ పట్టలు, పంపణీ చేసి భాదితులకు బరోసా కల్పించారు. ఛైర్మన్ పర్వతరెడ్డి మాట్లాడుతు విప్పతులు ఎప్పుడు సంభించినా, బాధితులను ఆదుకునేందుకు తమ సంస్ధ ఎల్లప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. తుఫాను సమయంలో కూడా నగరంలోని అనేక ప్రాంతాల్లో బాధితులను నిత్యం ఆహారం, మందులు, మంచినీరు సరఫరా చేయటం జరిగిందన్నారు. అలాగే తుఫాను సమయంలో నిరాశ్రయులైన వారిని గుర్తించి ఆదరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ కమిటి సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, మలిరెడ్డి కోటారెడ్డి, సుబ్బారెడ్డి, చామర్తి జనార్దన్, వాకాటి విజయ్‌కుమార్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, కే. సురేఖ, ఏవి రమణయ్య, కరిముల్లా, వెంటక రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారీస్థాయిలో అన్నదానం



**పాటూరు( కోవూరు), డిసెంబరు 12ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కోవూరు మండలం పాటూరు గ్రామంలో భారీస్థాయిలో విద్యార్థులకు, వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న వారికి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు, గ్రామ సర్పంచ్ బి. శ్రీదేవి, వైసీపీ నేతలు ఆదిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కేతా మల్లికార్జున, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## వాలంటీర్ల పై కక్ష సాధింపేనా ....



**వరికుంటపాడు, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్నవాలంటీర్ల ను కారణాలు లేకుండా, కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా మండల అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు 19 మంది వాలంటీర్లను ఏకపక్షంగా తొలగించారు. ఈ విషయం మండలంలో పనిచేస్తున్న వాలంటీర్లలో అలజడి లేపింది. ఈ విషయం పై మంగళవారం విరువూరు సచివాలయంలో పని చేస్తున్న వాలంటీర్లు ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి ని కలిసి తమను ఎందుకు తొలగించారో చెప్పాలంటూ తమ గోడును వెళ్ళబుచ్చుకున్నారు. వీరికి మద్దతుగా ఆ గ్రామ సర్పంచ్ తండ్రి, ఉపసర్పంచ్ సైతం ఎంపిడిఓ వద్దకు వచ్చి కనీసం వాలంటీర్లను ఎందుకు తొలగిస్తున్నారనే సమాచారం కూడా సర్పంచ్ కు కూడా తెలుపరా అంటూ ఆవేదన చెందారు. తమ పని తీరు మెరుగ్గా ఉన్న కొంత మంది తమ పై కక్ష కట్టి అధికారుల ద్వారా తోలగించారనీ ప్రభాతవార్త ఎదుట వాపోయారు. అలాగే జడదేవి గ్రామంలో సైతం వాలంటీర్ భర్త వేరే పార్టీలో పని చేస్తున్న కారణంగా వాలంటీర్ ను తొలగించారు. పార్టీలు చూడము, కులాలు చూడము, మతాలు చూడమంటు సేవ చేయాలనే ఆకాంక్షతో, అర్హులైన వారు ఏవరైనా వాలంటీర్ గా సేవలందించవచ్చని చెబుతుండగా ఇక్కడ మాత్రం మండల అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తు , జగనన్న ఆశయాలకు తూట్లు పొడుస్తూ ఒక్కసారే అంత మంది వాలంటీర్ల పై వేటు వేయడం వెనుక దాగి ఉన్న మతలబు ఏమిటో అర్థం కాక , ఆ నిరుద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. అస్సలే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుల గణన వంటి కార్యాక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంటే , ఒక్కసారిగా మండలంలో 19 మంది వాలంటీర్లను తొలగిస్తే ఆ సర్వే, ఇతర కార్యాక్రమాలు సజావుగా సాగేనా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. మరి ఈ సర్వేలు ఎవ్వరు పూర్తి చేస్తారు? లేక ఆ సర్వేలను నీరుగార్చే ప్రయత్నమా అనే సందిగ్దత నెలకొంది. కాబట్టి జిల్లా కలెక్టర్ అయిన స్పందించి తమ పోస్టులను తమకు అప్పగించాలనీ తొలగింపబడిన వాలంటీర్లు కోరుతున్నారు.

## పార్టీలకతీతంగా అర్హులందరికి పథకాలు వర్తింపజేస్తున్న సియం జగన్



**కావలి, డిసెంబరు 12 ప్రభాతవార్త** పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 2వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కావలి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వంకు సంబంధించి 200 రోజులైన సందర్బంగా ఎమ్మెల్యే భారీ కేక్‌ను కట్ చేసి ఆనందోత్సాహాల్ని వ్యక్తం చేశారు. ఈ 200 రోజుల పాటు గడపగడపకు వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు అందజేసి సమస్యల్ని తెలుసుకోవడం జరిగిందన్నారు. వైసిపి జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికి 200 రోజులుగా గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను ఆరా తీయడం జరిగిందన్నారు. 200 రోజులు ద్విగ్విజయంగా పూర్తి చేసుకోవడంతో వైసిపి నాయకులు, అధికారులకు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఏవార్డుకు, ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు అపూర్వ స్వాగతం పలికి సహకరించారన్నారు. నాపై అభిమానం చూపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సియంగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేత, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్రయాదవ్, పందిటి కామరాజు, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, మండలి కృష్ణారావు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కావలి ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ బాధ్యుడు, రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, మున్సిపల్ డిఇ సాయిరాం, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాజ్యసభలో పలు అంశాలపై వివరాలు కోరిన ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 12, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పార్లమెంటులోని రాజ్యసభలో పలు అంశాలపై ప్రశ్నలు వేశారు. దేశంలో రాష్ట్రాల వారీగా, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి జారీ చేయబడిన కిసాన్ క్రెడిట్ కార్డుల(కేసీసీ) వివరాలు తెలియజేయాలని కోరారు. 2015-16లో 7.53 కోట్లుగా ఉన్న ఆపరేటీవ్ కేసీసీ ఖాతాల సంఖ్య 2021-22 నాటికి పశుసంవర్ధక, మత్స్యకారులను చేర్చిన తర్వాత కూడా 7.13 కోట్లకు తగ్గింది. వాస్తవమేనా..? అయితే దానికి గల కారణాలు, రైతులకు మరిన్ని కిసాన్ క్రెడిట్ కార్డులను జారీ చేయడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు తెలియజేయాలని కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కరద్ సమాధానాలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఆపరేటీవ్ కిసాన్ క్రెడిట్ కార్డులు(కేసీసీ) 45,84,547 ఉన్నాయన్నారు. వీటి బకాయిలు మొత్తం 30 సెప్టెంబర్, 2023 నాటికి రూ. 60,576.14 కోట్లు అని తెలియజేశారు. పెరుగుతున్న ఎన్‌పీఏ కారణంగా ఆపరేటీవ్ కేసీసీ ఖాతాల సంఖ్య తగ్గిందన్నారు. 2015- 16లో 7.527 కోట్ల ఖాతాలు ఉండగా 2019-20లో 6.528 కోట్లకు తగ్గిందన్నారు. 30 సెప్టెంబర్, 20 23 నాటికి బ్యాంకులు, సంబంధిత శాఖలు, ఆపరేటీవ్ కేసీసీ ఖాతాల సంఖ్య 7.45 కోట్లకు చేరుకుంద న్నారు. వీటి బకాయిలు 2015-16లో 5.78 లక్షల కోట్ల నుంచి 9.18 లక్షల కోట్లకు చేరిందని పేర్కొ న్నా రు. కేసీసీల సంఖ్యను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు. వ్యవసాయం, సహకారం, రైతుల సంక్షేమ శాఖ, వ్యవసాయ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం లబ్దిదారులందరికి ఈ పథకం వర్తింపచేయడానికి నిర్ణయించిందన్నారు. ఇదే సమయంలో ఫేజ్-1 కింద సహకార బ్యాంకులు, ఆర్‌ఆర్‌బీల ద్వారా 12.57 లక్షల కేసీసీలు అందించబడ్డాయన్నారు. వీటి క్రెడిట్ పరిమితి రూ. 8.499.86 కోట్లు ఉందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీలో భాగంగా ప్రభుత్వం రైతులకు కవరేజీని ప్రకటించిందన్నారు. పశుసంవర్ధకశాఖ, పాడి పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో కేసీసీని అందించడానికి పాల సంఘాలు, పాల ఉత్పత్తి కంపెనీలకు చెందిన 1.5 కోట్ల మంది పాడి రైతులు, 1 మత్స్యకారులకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందన్నారు. దీని ద్వారా 1.32 కోట్ల కేసీసీలు సహకార బ్యాంకులు, ఆర్‌ఆర్‌బీల ద్వారా జారీ చేయబడ్డాయన్నారు. వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా చేసిన డ్రైవ్‌లో పీఎం కిసాన్ లబ్దిదారులకు 4.26 లక్షల క్రెడిట్ కార్డులను జారీ చేశామన్నారు. 19 సెప్టెంబర్ 2023న ఆర్థిక అండ్ కార్పొరేట్ వ్యవహారాల మంత్రి, వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రి ఆధ్వర్యంలో ఘర్ ఘర్ కేసీసీ అభియాన్‌ని ప్రారంభించారని వివరించారు.

## ఆరోగ్య సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలి



**ఇనమడుగు(కోవూరు,) డిసెంబరు 12ప్రభాతవార్త** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశాలు, ఆరోగ్య సిబ్బంది ప్రభుత్వం తమకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ సూచించారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఏయే సేవలు అందిస్తున్నారు. మీరిచ్చిన సేవలకు ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతుల్లో రక్తహీనత లేకుండా ప్రతి ఒక్కరూ బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకునేలా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం రూపొందిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టి ప్రజల ముంగిటికే వైద్య సేవలు అందించేలా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఓ డాక్టర్ రమేష్‌నాథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ నిరంజన్, సీహెచ్‌వో కె. నరసమ్మ, సూపర్‌వైజర్లు, తదితరులు ఉన్నారు.

## ఏపీలో మహిళల ప్రాణ, మానాలకు రక్షణ లేదు



**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త- వైద్యం** రాష్ట్రంలోని ఆడ ఇద్దలకు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మీ ఆరోపించారు. మంగళవారం నగరంలోని జిల్లా టీడీపీ కేంద్ర కార్యాలయంలో భూలక్ష్మీ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా ఏపీలో అక్కడి కంటే ఎక్కువగా ఈ నేరాలు చోటు చేసుకున్నాయన్నారు. రాష్ట్రంలో మహిళలు, బాలలు, వృద్దులపై నేరాలు విపరీతంగా పెరిగాయని, ఆర్థిక, సైబర్ నేరాలు ఎక్కువయ్యాయన్నారు. హత్యాయత్నాలు, అపహరణలు పెరిగాయన్నారు. జాతీయ నేర గణాంక సంస్థ(ఎన్సీ ఆర్బీ) సోమవారం విడుదల చేసిన వార్షిక నేక నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించింది. ఆర్థిక నేరాల రేటు జాతీయ స్థాయిలో 14 శాతం ఉండగా ఏపీలో 17.5 శాతం ఉందని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ నమోదు చేసిన కేసుల సంఖ్య కూడా పెరిగింది. 2021లో ఇలాంటివి 115 కేసులు పెట్టగా గతేడాది 134 కేసులు నమోదు చేశారని పనబాక వెల్లడించారు. మానవ అక్రమ రవాణా కేసుల్లో ఏపీ దేశంలో నాల్గో స్థానంలో ఉందన్నారు. దిశా చట్టాలు దిశా యాప్, దిశా పోలీసు స్టేషన్ అంటూ ప్రసారమే తప్ప మహిళలకు రక్షణ ఎక్కడుందని ప్రశ్నించారు. మహిళలపై జరిగే జరిగే అరాచకాలపై లా అండ్ కంట్రోల్ చేయకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్న ఈ వైసీపీ ప్రభుత్వానికి 2024లో గద్దదించే పరిస్తితి, మహిళలు తీసుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొమరి విజయమ్మ, నెల్లూరు నగర అధ్యక్షురాలు కపిర రేవతి, పార్లమెంటు అధికార ప్రతినిధులు మంగమ్మ, పద్మజ, ఆర్గస్ సెక్రటరీ శ్రీదేవి, ప్రమీలమ్మ, రాష్ట్ర బీసీ నాయకురాలు శివలక్ష్మీ, మాజీ రాజా రాజేశ్వరమ్మ, ఛైర్మన్ శోభారాణి, మెప్మా మెంబర్ అరుణమ్మ, నెల్లూరు రూరల్ కార్యదర్శి బుజ్జమ్మ పాల్గొన్నారు.

## టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించండి



**నెల్లూరు, డిసెంబర్ 12, ప్రభాత వార్త వైద్యం** మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను క్షేత్రస్థాయి నుంచి ప్రజలకు వివరించాలని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని గోమతి నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఆయన టీడీపీ నాయకులతో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర డివిజన్ల ప్రధాన కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. మాజీ మంత్రి పొంగూరు మాట్లాడుతూ టీడీపీ చేసిన అభివృద్ధిని ప్రస్తుతం వైసీపీ చేస్తున్న నియంతపు పాలనను ప్రజలకు వివరించాలని నారాయణ వారికి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ప్రజారంజక మేని ఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీపై క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని డివిజన్‌ల టీడీపీ ప్రధాన కార్యదర్శులకు పలు అంశాలపై పొంగూరు నారాయణ దిశా నిర్ధేశం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ప్రజారంజక మేని ఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీపై క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలోని డివిజన్‌ల టీడీపీ ప్రధాన కార్యదర్శులకు పలు అంశాలపై పొంగూరు నారాయణ దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి పొంగూరు నారా యణ మాట్లాడుతూ త్వరితగిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. అదే విధంగా టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజారంజక పాలన టీడీపీతోనే సాధ్యమవుతుందని, వైసీపీ అరాచక పాలనకు స్వస్తీ చెప్పేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు డివిజన్ల టీడీపీ నాయకులు వివరించాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రస్తుతం వైసీపీ చేపడుతున్న నియంతృత్వ పాలన గురించి ప్రజల్లో చర్చించాలని సూచించారు. డివిజన్ల పరిధిలోని ప్రధాన కార్యదర్శులు, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలి



కోవూరు, డిసెంబరు 12ప్రభాతవార్త : కోవూరు ఎమ్మెల్యేగా ఆరు సంవత్సరాలు గెలిచి ఒక దఫా మంత్రిగా చేసిన కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ కోవూరు వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రసన్నకుమార్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం కోవూరు పురవీధులను ప్రసన్నకుమార్‌రెడ్డి కటౌట్‌తో నింపివేశారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి బజార్ సెంటర్ వరకు పెదనద ఎత్తున నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బజార్ సెంటర్‌లో 64 కిలోల బర్త్‌డే కేక్‌ను శాసనమండలి సభ్యులు రఘురామరాజు చేతుల మీదుగా కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంత ప్రజాబలం ఉండబట్టే ఆరు సార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారని, అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని నేటి రాజకీయ నాయకులు ముందుకు సాగాలన్నారు. కోవూరు నియోజకవర్గాంలో అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఆయనను ప్రజలు గెలిపించుకుంటారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గాన్ని ఇప్పటికే ఊహించని స్థాయిలో అభివృద్ధి చేశారన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి వేడుకలు మరెన్నో ఆయన జరుపుకోవాలన్నారు. ఇంత పెద్ద ఎత్తున స్వాగతం పలికిన పార్టీ నాయకులను , కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా తాను, నిరంజన్‌బాబురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితోనే నడుస్తున్నామన్నారు. ఎవరెన్ని చెప్పినా కోవూరు ఎమ్మెల్యేగా రానున్న ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డి విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. అనంతరం కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోపడుగుపాడు సొసైటీ ఛైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ అహ్మద్, వైసీపీ నేతలు ౨ డి. శ్రీనివాసులు, విన్నకోట రాధాకృష్ణ, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్‌స్వామి, పెదనద సంఖ్యలో నాయకులు, కార్యకర్తులు. తదితరులు ఉన్నారు.

## జనసేన-తెలుగుదేశంల కలయికకు మద్దతు ఇవ్వండి



నెల్లూరు, డిసెంబరు 12 ప్రభాతవార్త-విద్య రాష్ట్రాభివృద్ధి కోసం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం పార్టీల కలయికకు ప్రజలు మద్దతు పలికి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి పొంగూరు నారాయన సతీమని పొంగూరు రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని స్థానిక మాగుంటలేఅవుట్ ఎగ్జాటికా సమావేశ మందిరంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో మహిళా చైతన్య వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విజన్ ఉన్న నాయకులు నారాచంద్రబాబునాయుడు, నిజాయితీ ఉన్న నాయకులు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. రాష్ట్రంలోని అవినీతిని, రౌడీ ఇజాన్ని రూపుమాపి రాష్ట్రభివృద్ధి జరగాలంటే వీరి కలయికను అందరూ స్వాగతించాలన్నారు. ఇరు పార్టీలుకలిసి నగరంలో పనిచేయటం శుభపరినామని, అభిశృద్దికి మారుపేరు నారాయణ అని గుర్తుచేశారు. మంత్రిగా ఆయన నెల్లూరు నగరంలో అనేక కార్యక్రమాలను చేపట్టారని, ఇంకా అనేక కార్యక్రమాలను అర్థాంతరంగా వైకాపా ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో నారాయనను గెలిపించుకుటే నగరాన్ని సుందరంగా తీర్ధి దిద్దుతామని, మిగిలివన పనులను తక్షణం పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రాభివృద్దిలో మహిళలు కూడా భాగసా వ్యములు కావాలని, ఇక్కడకు వచ్చిన మహిళలు కూడా వారివారి పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించి ఓటర్లను చైతన్య వంతులను చేయ్యాలన్నారు. గునుకుల మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధి కోసం తమ పార్టీ అధినేతపవన్‌కళ్యాణ్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి పార్టీకోసం పనిచేస్తామనాఇ హామీ ఇచ్చారు. పార్టీల అభ్యర్ధులు ఎవ్వరైనా ఉమ్మడిగా పనిచేసి వారి గెలుపుకోసం శక్తి వంచన లేకుండా పాటుపడతామని స్పష్టంచేశారు. ఓ సంసారాన్ని నిర్మాణాత్మకంగా అభివృద్ధి చేయటంలోస్త్రీల పాత్ర ముఖ్యమైనదని, అదే విధంగా రాజకీయాల్లో కూడా స్త్రీలకు ముఖ్యపాత్ర ఉందన్నారు. నేడు కేంద్రం ప్రకటించిన రిజర్వేషన్లలో 33శాతం మహిళలే ఉన్నారన్నారు. నగర అభివృద్ధికి నారాయన చేసిన సేవలు మరువలేనివని, వారి గెలుపుకోసం నారాయణ సతీమని రమాదేవి ప్రజలకు చైతన్య పరుస్తూ కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. అందరూ సమీష్టిగా కృషిచేసి ఉమ్మడి అభ్యర్ధి గెలుపుకు పాటుపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గునుకుల సతీమణి గునుకుల విజలక్ష్మీ, వీర మహిళా నాయకురాళ్లు కోలా విజయలక్ష్మీ, రేణుక, ఉమాదేవి, హైమావతి, కృష్ణవేణి, కవితా, శ్యామల, సునీత, తదితరులు పాల్గొన్నారు.